# కథావేదిక


**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

"ఈమధ్య హైదరాబాద్‌లో సామూహిక స్వయంవరాలు జరుగుతున్నాయిట" అంది అమ్మనాన్నతో.

"నీకెవరు చెప్పారు?" అడిగారు నాన్న.

"మన పక్కింటి పార్వతి గారి అమ్మాయి కమల లేదూ వాళ్లమ్మాయి కోసం సంబంధాల వేటలో ఉందిట ఆమె చెప్పింది. అక్కడ అన్ని కులాలవారికి సంబంధించిన స్వయంవర మంటపాలున్నాయిట. ప్రతి నెలా ఆదివారం అక్కడ సామూహిక స్వయంవరాలు నిర్వహిస్తారట" అంది అమ్మ.

## స్వయంవరం



**-బి.వి.శేషమాంబ**

'ఆదివారం సంతలాగా' అనుకున్నాను మనసులోనే.

"అదేంటి? మన ఊళ్ళో సంతలాగా" అన్నారు నాన్న.

"ఛ...ఛ..ఎప్పుడూ పిచ్చిమాటలే. మనూళ్ళో సంతకి దానికి పోలి కేంటి?" నవ్వుతూ విసుక్కుంది అమ్మ.

"అంతేకదమ్మా! సంతలో సరుకు అమ్ముకోవడానికి చుట్టుప్రక్కల పల్లె టూళ్ళవాళ్ళు ఆదివారం సంతకెళ్ళినట్టే..." నా మాట పూర్తికాకుండానే అడ్డు కుంది అమ్మ "నువ్వొక్కడివి మధ్యలో" విసుక్కుంది.


"సరేలే చెప్పు" అన్నాను బుద్ధిగా.

"నువ్వు కూడా అక్కడికి వెళ్ళి రిజిస్ట్రేషన్ చేయించు" బాంబు పేల్చి నట్టు చెప్పింది.


ఫక్కున నవ్వారు నాన్న.

"ఓ పక్క సంతలాగా అని మేము జోక్ చేస్తుంటే నువ్వలా అనడం బాగా లేదమ్మా" అన్నాను కినుకగా.

## మహిమా న్వితం



ఎప్పుడూ ఒకేలా కన్పిస్తే ఏం బావుంటుంది? అందుకే తారలు కొత్తకొత్త అవతారాలెత్తుతుం టారు. పెద్దగా అవకాశాలు లేని తారలు జనం నుంచి సానుభూతి పొందేం దుకు కాకుండా కొన్ని సేవాకార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా కొత్త ఇమేజ్ని సొంతం చేసుకుంటుంటారు. ఎప్పుడూ రూమర్లు, గాసిప్స్ కేంద్రబిందు వయ్యే మహిమా చౌదరి ఇప్పుడు కొత్త గెట ప్లో అందరికీ దర్శనం ఇస్తోంది. 'ఎప్పుడూ కెమే రాలు, సినిమాల గురించి కాక మన సమాజం గురించి ఆలోచిస్తే వర్క్లో మొనాటనీకి అవకాశం ఉండదు' అంటోంది మహిమా.




"అలాకాదురా అక్కడైతే అన్నిరకాల సంబంధాలు దొరుకుతాయిట. అన్ని రేంజ్లు, అన్ని ఏజ్లు" అంది అమ్మ కన్విన్స్ చేస్తున్నట్టుగా.

"బాగుంది. ఊళ్ళో అమ్ముడుపోని సరుకును సంతకు తీసుకెళ్ళినట్టు" అన్నాను ఉడుక్కుంటూ.

"తప్పేముందిరా మ్యారేజ్బ్యూరోలు అని ఇంగ్లీష్లో చెప్పినా, పాతకా లంలో స్వయంవరాలన్నా, పెళ్ళిళ్ళ పేరయ్యకి సంబంధాలు చూడమని చెప్పినా అన్నిటి పరమార్థం ఒక్కటే కదా" అంది అమ్మ.

"ఐనా అక్కడ రిజిస్ట్రేషన్ చేయడం అంటే నాకు చాలా అవమానంగా ఉందమ్మా" అన్నాను.

"ఇంకెంతకాలం ఇలా ఉంటావు. వచ్చిన సంబంధాలు నచ్చక, నచ్చిన సంబంధాలు రాక చూసి చూసి నాకే విసుగేస్తోంది. నా వయసైపోతోంది, ఓపిక తగ్గిపోతోంది అర్థం చేసుకోరా" అంది.

"ఏంటమ్మా నీ చాదస్తం? ఇంకా నాన్న రిటైర్ కాలేదు. నీకు వయసు, ఓపిక అయిపోవడం ఏంటి చెప్పు? కాస్త ఓపిగ్గా వెతుక్కోవాలి గానీ తొంద రపడి ఏదో ఒకటి ఎలా చేసుకోను నచ్చకుండా" అన్నాను చిరాగ్గా.

"బంగారం లాంటి సంబంధాలు వచ్చినప్పుడు ఐదేళ్లనుంచీ అప్పుడే పెళ్లేంటని కొన్నాళ్ళు, చెల్లి పెళ్లి అని కొన్నాళ్ళు, మంచి ఉద్యోగం అంటూ కొన్నాళ్ళు వాయిదా వేశావు" నిష్ఠూరాలాడింది అమ్మ.

"ఎందుకంత బాధపడతావమ్మా! నేను మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్లర్ని" నా మాట పూర్తికాలేదు.

"అది పదేళ్ల కిందటి మాట" అన్నాడు అప్పుడే లోపలికి వస్తున్న సుధీర్.

"నీలాగా పెళ్లి చేసుకుని సంసారంలో పడిపోయి ఈదలేక బాధపడడం లేదని, లైఫ్ ఎంజాయ్ చేస్తున్నానని నీకు కుళ్ళు" అన్నాను ఒళ్ళుమండి.

"ఏంటి సండే స్పెషల్ టాపిక్ వీడి పెళ్ళి గురించేనా!" నవ్వుతున్న వాణ్ణి చూస్తే ఇంకా ఒళ్ళు మండింది.

"ఆడపిల్ల గుండెల మీద కుంపటి అంటారు కానీ దాని పెళ్లి చేసినంత సులభంగా వీడి పెళ్లి చేయలేకపోతున్నాం" అంది అమ్మ.

"కొన్ని కేసులింతే ఆంటీ? చెబితే వినరు, వాళ్లకి తోచదు" సానుభూతి కురిపించాడు సుధీర్.

"అమ్మా టాపిక్ మార్చు. లేకపోతే వీడు రెచ్చిపోతాడు" అన్నాను.

"ఆంటీ మీకో విషయం చెప్పాలి. హైదరాబాద్లో నెలకోరోజు స్వయం బేరం, సారీ సారీ స్వయంవరం నిర్వహిస్తున్నారట. మనవాణ్ణి కూడా పంపిం చండి" అని కోపంగా చూస్తున్న నన్ను పట్టించుకోకుండానే "అదృష్టం ఉంటే మంచిబేరం తగలొచ్చు" అన్నాడు.

"నువ్వునోర్ముయ్! ఐదేళ్ల క్రితం పెళ్లయినంతమాత్రాన నువ్వేమీ ఉచిత సలహాలివ్వక్కర్లేదు" అన్నాను కచ్చగా.

"ఊరుకోవయ్యా సుధీర్! నువ్వు మరీను. తల్లిని కాబట్టి ఊరుకోలేక ఏదో అంటాను. నీకెందుకు? ఐనా తల్చుకుంటే ఈ క్షణంలో పెళ్లి చేసేయ గలం. ఏదో వాణ్ణి నొప్పించడం ఎందుకని ఊరుకుంటున్నాం" అంది అమ్మ నన్ను వెనకేసుకొస్తూ.

"ఏమైనా అనండి. వీడికి సంతకెళితే తప్ప సారీ ఆ స్వయంవరానికి వెళితే తప్ప పెళ్లికుదరదని నాకన్పిస్తోంది" అన్నాడు. ఊరుకుంటే వాడు సుధీర్ ఎందుకవుతాడు?

"అమ్మా! నాకు పనుంది ఓ సారి ఆఫీస్కి వెళ్లాలి" విసురుగా లేచాను.

"అయ్యో అంత కోపం ఎందుకురా? ఏదో జోక్ చేశాను" అని నన్ను చల్లబరుస్తున్నట్టు అంటుంటే మళ్లీ కూర్చోబోయాను "ఐనా ఆదివారం ఆఫీస్ ఏంటి సంతకెళ్లాలి గానీ" అనేసి "సారీ సారీ ఇంక అనన్లే" అంటూ

లేవబోతున్న నన్ను ఆపేశాడు చేయిపట్టి.

ఇంతలో అమ్మ అందరికీ కాఫీ తెచ్చింది.

కాఫీ ఓసారి సిప్‌చేసి "జోక్ చేయడం కాదు గానీ హైదరాబాద్‌లో స్వయంవరానికి మంచి మంచి మ్యాచ్‌లు వస్తున్నాయిట'' గుర్రుగా చూస్తున్న నావైపు చూడకుండా కొనసాగించాడు "నాకు తెలిసే ఇద్దరు ఇలా వెళ్ళి అలా సంబంధాలు కుదుర్చుకున్నారు. నిజం ఆంటీ! సీరియస్‌గా చెబుతున్నా. విన్నప్పుడు నాకూ తమషాగా అనిపించింది. కానీ వివరాలు తెలుసుకున్నాక, అక్కడ వీడికి మంచి మ్యాచ్ కుదురుతుందనిపిస్తోంది. వీణ్ణి హైద్రాబాద్ తీసుకువెళ్దాం'' అన్నాడు.

"నువ్వు చిన్ననాటి ప్రాణస్నేహితుడివి అనుకుంటే నన్ను సంతలో పశువుని చేస్తున్నావు'' అన్నాను.

"ఛ...ఛ..అలా ఫీలవ్వద్దు. ఇది మాడర్న్ స్వయంవరం అనుకో అంతే. ఆదివారం వెళ్దాం. నీకంత ఎంబరాసింగ్‌గా ఉంటే మనిద్దరం వెళ్దాం ఆంటీ వాళ్ళు వద్దులే'' అన్నాడు.

"నిజమేరా మేము వస్తే నీకు కలిసి రావట్లేదో ఏమో సుధీర్‌తో వెళ్ళు'' అంది అమ్మ.

అప్పటికి సరే అన్నా వచ్చే ఆదివారం ఊళ్ళో లేకుండా ఎటైనా (హైదరాబాద్ కాకుండా) వెళ్ళిపోవాలని గట్టిగా డిసైడ్ చేసుకున్నా మనసులో.

చూడడానికి సినిమా హీరోలా ఉంటానని మీసాలొచ్చిన దగ్గర్నుంచి అందరూ అనడం విని పొంగిపోయేవాడిని.

పాతికేళ్ళ వయసులో ఓ పెద్ద ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగంలో చేరాను.

"ఇంత తెలివైనవాడివి ఐసిడబ్ల్యుఎ కోర్సు చేయి, మంచి భవిష్యత్తు ఉంటుంది, కంపెనీలోనే ఆఫీసర్ కావచ్చు'' అంటూ అనుభవజ్ఞులు సలహా ఇవ్వడంతో మళ్లీ చదువుకి శ్రీకారం చుట్టాను.

ఉద్యోగం సాధించిన ఊపులో చదువు మొదలుపెట్టినా తెలివి ఉన్నా హార్డ్‌వర్క్ లేకపోవడంతో మనసు డైవర్టయ్యి బద్ధకం పెరగసాగింది. అడపాదడపా లీవ్‌లు పెట్టి ఆర్నెల్లకోసారి అటెండ్ అవుతున్నా దాన్ని పూర్తిచేయడం కష్టం అయ్యింది.

మార్చి, సెప్టెంబర్‌లాగా జూన్, డిసెంబర్ అంటూ రాసీ రాసీ ఎలాగో ఇంటర్ పూర్తిచేశాను.

ఇంక ఫైనల్‌కూడా పెట్టుకుంటే అప్పటికే మొదలైన 'బట్టతల'కి 'ట' వత్తులు పెరిగిపోతాయని భయమేసి పెళ్లి సంబంధాలు వెతకడానికి ఇంట్లో గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసరికి నాకు 30దాటాయి.

నా పర్సనాలిటీకి, రంగుకి, టేస్ట్‌కి తగ్గ సంబంధాలు దొరకక రెండేళ్ళు గడిచాయి.

పర్సనాలిటీ తరిగిపోయి, రంగు కరిగిపోయి బొజ్జ పెరిగిపోయి వయసు ముదిరిపోయేలోగా ఏదో ఒకటి మెచ్చుమంటూ అమ్మ పోరు ఎక్కువయ్యింది.

కళ్యాణం వచ్చినా, కక్కొచ్చినా ఆగదంటారు కానీ రాకపోతే మాత్రం చచ్చినాకక్కలేం. నా కళ్లముందే ఎంతోమందికి చిటికెలో పెళ్లిళ్ళు కుదురుతున్నాయి.

అలాగని సర్దుకుపోవడం నాకిష్టంలేదు. ఎలాగూ ఐసిడబ్ల్యుఎ ఫైనల్ గెలవలేకపోయాను, కనీసం పెళ్లయినా నేను కోరుకున్నట్టు కుదరదా అని గింజుకున్నాను.

నా ఇష్టానికి వ్యతిరేకంగా అమ్మ సహకారంతో నన్ను స్వయంవరానికి లాక్కొచ్చాడు సుధీర్.

కోఠి సెంటర్లో రెండంతస్తుల భవనం 'స్వయంవర వేదిక' అందులోకి వెళ్లాలంటే ఎందుకో సిగ్గనిపించింది.

సుధీర్ నన్ను పట్టించుకోకుండా ముందుకెళ్ళి రిసెప్షన్ కౌంటర్ నుంచి అప్లికేషన్ తెచ్చాడు.

వాడే మొత్తం పూర్తిచేసి, ఫోటో అంటించి నా చేత సంతకం చేయించి కౌంటర్లో ఇచ్చాడు.

అక్కడున్న కేబుల్ టీవీలో ఏదో ప్రోగ్రాం వస్తోంది వెయింటింగ్ బోర్ కొట్టకుండా కాబోలు.

ఏర్పాట్లు బాగానే ఉన్నాయి. 'మరి రిజిస్ట్రేషన్‌కి వెయ్యి నూటపదహార్లు తీసుకోలా!' అనుకున్నా. ఓ పదినిముషాల తర్వాత పేరు పిలిచి ఐడెంటిటీ కార్డ్ ఇచ్చారు. అంతా పక్కాగా కంప్యూటరైజేషన్‌తో నడుస్తోంది అక్కడి సిస్టమ్.

రిజిస్ట్రేషన్ తతంగం పూర్తయ్యాక అందర్నీ వెనకాల ఆడిటోరియంకి వెళ్లమన్నారు.

అక్కడ స్క్రీన్‌మీద ఓ వైపు వధువుల పేర్లు, ఓ వైపు వరుల పేర్లు


## రికార్డు యావ

బోస్నియాలో 75ఏళ్ళ నెడెల్‌కో ఇవనివ్ అనే ఆయనకి తరచూ జైలుకెళ్లి రావడం పరిపాటైంది. అతనిప్పటికి 162 సార్లు పెళ్లిళ్ళు చేసుకున్నాడట. కనీసం మరో వందసార్లు పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాడట. అతని మొదటి పెళ్ళి 35ఏళ్ళ వనితతో అతనికి 15వ ఏట జరిగిందిట. అతనికి తరచూ పెళ్ళి చేసుకోవడంలోనో, లేక విడాకులు తీసుకోవడంలోనో బిజీగా ఉంటున్నాడట. అందుకే ఇన్నేళ్లల్లో అతనికి పుట్టిన పిల్లలు 14మంది మాత్రమే. ఇదంతా తన పేరు గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ఎక్కడానికేనట.

## క్రిస్టమస్ మిరకిల్

బ్రెజిల్‌లో 60ఏళ్ళ ఫ్లోరెన్స్ కార్టో అనే స్త్రీ టీవీ చూస్తుండగా ఎవరో పొరపాటున కాల్చిన పిస్టోల్ గుండువచ్చి ఆమె చెవివక్క నుంచి దూసుకుపోయి ఆమె తలలో దిగబడిపోయింది. చిత్రంగా ఆమెకు స్పృహ తప్పలేదు. అలా రక్తధారలతో దగ్గర్లో ఉన్న ఫ్లామింగో ఆస్పత్రి దాకా నడిచివెళ్లింది. స్లోమోషన్‌లో ఆ బులెట్ వచ్చి తగలడం వల్లనే ఆమెకు ప్రమాదం తప్పిందట. అది నిజంగా ఆమె పాలిట క్రిస్టమస్ మిరకిల్ అని అన్నారు డాక్టర్లు. చిన్న ఆపరేషన్‌తో గుండును తీసేసి ఆమెని ఒక్కరోజులో ఇంటికి పంపేశారు.

-తటవర్తి



ఉన్నాయి.

లిస్ట్ చూస్తే వరులకంటే వధువుల పేర్లు చాలా తక్కువ ఉన్నాయి.

"ఏంట్రా ఆడిపిల్లలు మగవాళ్లకంటే దేశంలోనే తక్కువున్నారా? ఇక్కడ తక్కువ ఉన్నారా?" గుసగుసలాడాడు సుధీర్.

"ఏమో! వద్దన్నా లాక్కొచ్చావు. ఇక్కడ చూస్తే వెకెన్సీలు తక్కువ, అప్లికేషన్లు ఎక్కువలాగా ఉంది పరిస్థితి" అన్నాను.

"ఏ పుట్టలో ఏ పాముందో" అన్నాడు సుధీర్.

"అసలు పుట్టలో పాముందో లేదో" అన్నాను.


"అటు పద. అందరూ అటు వెళ్తున్నారు" అంటూ లాక్కుపోయాడు సుధీర్.

ఓ ఇద్దరు ముగ్గురు నడి వయస్సు ఆడవాళ్ళు మెరుపుతీగలా ఉన్న ఓ అమ్మాయి చుట్టూ చేరి "నీ పేరేంటి? ఏం చదివావు? ఏజ్ ఎంత?"లాంటి ప్రశ్నలు కురిపిస్తున్నారు.

## టైం బాగుంది గురూ



సినీతారల వ్యవహారాల మీద ఎన్నో రూమర్లు, గాసిప్‌లు వస్తూ పోతుంటాయి. తారలు కొన్ని సినిమా ఆఫర్లని తిరస్కరించడం, కొన్నిటికి ఓకే చెప్పడం మామూలే. 'సక్సెస్ హీరోకి ఇలాంటివి మామూలే. అయితే మన ఇమేజ్‌కి తగ్గట్టుగా మనం ఎంచుకునే పాత్రలు కూడా ఉండాలి. మనమీద నెగెటివ్ ప్రభావం ఉండకుండా చూసుకోవాలి' అంటోంది కరీనాకపూర్. షాహిద్‌తో వ్యవహారం గురించి మాట్లాడక ఇప్పుడిలా కొత్త మాటలు చెబుతోంది. ఇప్పుడు షాహిద్‌తో కలిసి నటిస్తున్న సినిమా కారణంగా ఇద్దరూ ఎక్కువటైం కలిసి ఉండే అవకాశం చిక్కుతున్నట్టుంది.




"అయ్యో నేను మా అన్నయ్య మ్యాచ్ కోసం వచ్చానండీ" అంటూ మెలికలు తిరిగినంత పనిచేసిందా మెరుపుతీగ.

ఆ హాల్లో వేసున్న కుర్చీల్లో కూర్చుంటున్నారు వచ్చినవాళ్ళు. సెంట్రలైజ్డ్ ఏసీతో, మంచి డెకరేషన్‌తో చాలా రిచ్‌గా ఉందా హాలు. సన్నగా సన్నాయి సంగీతం వినిపిస్తోంది.

అక్కడున్న ఓ స్టేజ్‌మీద మైకు, సోఫాసెట్, నాలుగుకుర్చీలు ఉన్నాయి. అరగంట గడిచాక స్టేజ్‌మీద లైట్లు వెలిగాయి. ఆడియన్స్ వైపు లైటింగ్ డిమ్ అయ్యింది.

పాతికేళ్లమ్మాయి మైకు ముందు నిలబడింది. అమ్మాయి సంప్రదాయబద్ధంగా, ఒద్దికగా ఉంది.

ఆ అమ్మాయి నోటికి చేయడ్డుపెట్టుకుని చిన్నగా గొంతు సవరించుకుని "దయచేసి వినండి" అంది అదేదో యాడ్‌లోలాగా.

"కొత్తవారి సౌకర్యం కోసం స్వయంవర వివరాలు ఒకసారి మనవి చేస్తాను" అంది.

"ఇప్పటివరకూ రిజిస్టర్ చేయబడిన వధూవరుల వివరాలు కంప్యూటర్‌లో ఫీడ్ చేయబడి, ఇంకొద్దిసేపట్లో మీకు అందించబడుతాయి. ఇప్పుడు ఇక్కడ మనతో పాటు ఉన్న వధూవరుల పేర్లు నేను ఒక్కొక్కటి చదువుతాను. వారితో పాటూ వారి తల్లిదండ్రులు లేదా వారి తరఫున వచ్చినవాళ్ళు నేను పేరు చదివినప్పుడు వేదిక మీదికి రావలసి ఉంటుంది. వధూవరుల వివరాలు కాబోయే భాగస్వామికి కావలసిన అర్హతలు చదువుతాను. ఆసక్తి ఉన్నవారు కోరితే బయట ఉన్న క్యాబిన్స్‌లో వారితో సమావేశం ఏర్పాటు చేస్తాం"అని కాసేపు ఆగింది.

మైకమ్మ పేర్లు చదువుతుంటే పెళ్లిచూపులకి తయారై వచ్చినట్టున్నవారు ఒక్కొక్కరు వేదిక మీదికి వచ్చి వెళ్తున్నారు. ఆల్ఫా బెటికల్ ఆర్డర్‌లో పేర్లు వస్తున్నాయి.

కాబట్టి నా పేరు రావడానికి ఇంకా టైం ఉంది.

నాకు టెన్షన్‌తో కాళ్ళు వణుకుతున్నట్టున్నాయి.

"ఏంట్రా వరులే ఎక్కువున్నారు వధువులకంటే. అసలెందుకురా మగజనాభా ఇంతగా పెరిగిపోయి ఆడ జనాభా తగ్గిపోయింది" అన్నాను సుధీర్ చెవిలో.

గంభీరంగా ఉన్నవాణ్ణి కదిలించాలంటే భయమేసి ఊరుకున్నా.

కాసేపాగి "తగిన పార్టనర్‌ని సెలెక్ట్ చేసుకోవడానికి చాలినంతమంది అమ్మాయిలు లేకపోతే ఎట్లాగ?" అడిగాను ఊరుకోలేక.

"ఇంక మగవాళ్ళు తమకి క్లోజ్‌గా ఉండే మగవాళ్లనే ఆడవాళ్లుగా మార్చి పెళ్లిచేసుకోవాల్సిందే" అన్నాడు వాడు.

ఇంకవాణ్ణి కదిలించకుండా కళ్ళు మూసుకుని కూర్చున్నాను.

ఇంతకుముందు వచ్చిన మ్యాచ్‌లన్నీ నాకు నచ్చితే అమ్మాయికి నచ్చక, అమ్మాయికి నచ్చితే నాకు నచ్చక తప్పిపోయాయి. కొన్ని అమ్మవల్ల కూడా తప్పిపోయాయి.

నాకు బాగా నచ్చిన ఓ అమ్మాయి హోటల్ మేనేజ్‌మెంట్ చేసి ఫైవ్‌స్టార్ హోటల్లో హైదరాబాద్‌లో జాబ్‌చేస్తోంది. సరే నాకెలాగూ అక్కడికి ట్రాన్స్‌ఫర్ అయ్యే అవకాశం ఉంది కదా అని సరే అనమన్నాను. కానీ అమ్మకి హోటల్లో ఉద్యోగం నచ్చలేదు.

మేము అమ్మని కన్విన్స్ చేసేసరికి పుణ్యకాలం పూర్తయ్యి ఆమెకి ఆ హోటల్ మేనేజర్‌తో పెళ్లయిపోయింది.

అసలదేం చిత్రమో కానీ ఎంతముందుకు మొండికేసైనా సరే నేను వెళ్ళి ఒకసారి చూసినా చూడాలనుకున్నవాళ్ళకి అర్జెంట్‌గా పెళ్లి కుదిరిపోయేది.

చివరికి ఈ ఫీల్డ్‌లో నేను రామాయణంలో సుందరకాండ పారాయణమంత, సుభద్రా కళ్యాణం పుస్తకమంత పవర్‌ఫుల్‌గా పేరు పడిపోతానేమో

అనే అనుమానం మొదలయింది.

మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ని కాస్తా పోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్‌గా మిగిలిపోతాననే భయం పట్టుకుంది.

అమ్మాయిలు ఇలా చదువైపోగానే అలా ఏదో ఒక ఉద్యోగంలో చేరి పోయి పెళ్ళిళ్ళు చేసుకుంటునట్టున్నారు. అసలు నాకు సూటబుల్ ఏజ్‌లో ఉన్న అమ్మాయిలు కనిపించట్లేదు. కనిపించినా ముదురుగా అనిపిస్తు న్నారు. అలా అంటే "నువ్వు మాత్రం లేత బెండకాయవా?" అంటారు నాన్న.

ఈ లేత, ముదురు కూరగాయల భాషతో స్వయంవరం సంతలాగే అని పిస్తోంది.

"ఒరేయ్! ఆ అమ్మాయి వైపు అంతసేపు చూస్తే బాగుండదు" అంటూ సుధీర్ మోచేత్తో కత్తితో పొడిచినట్టు డొక్కలో పొడిచేసరికి "అమ్మా!" అని అరవబోయి ఆపుకున్నాను.

"ఆ అమ్మాయి ఇబ్బందిగా మనవైపు చూస్తుంటే నాకు అర్థంకాలేదు. నిన్ను చూస్తే అర్థమయింది. మరీ అంత రెప్ప కొట్టకుండా చూడడం సభ్య తగా ఉండదు. కొంచెం డీసెంట్‌గా బిహేవ్ చెయ్యి" సన్నగా చీవాట్లు వేస్తు న్నట్టు సుధీర్ అంటుంటే నవ్వొచ్చింది నాకు.

"మీ ఇద్దరికీ అర్థంకాలేదు కానీ నేను శూన్యంలోకి చూస్తూ ఫ్లాష్‌బ్యాక్ లోకి వెళ్లా"

ఇంతలో నా పేరే మైక్‌లో వినిపించింది తడబడుతూ లేచి నిలబడ్డాను.

"సరిగ్గా నడువ్ లేకపోతే కాళ్ళు సరిగ్గా లేవనుకుంటారు చూసిన వాళ్ళు" హెచ్చరించి నా వెనకే కదిలాడు సుధీర్.

ఇద్దరం వేదిక మీదికి వెళ్లాం.

"ఇటు కూర్చోండి" అంటూ సుధీర్ చేయి పట్టి లాగి పెళ్లికొడుకు కుర్చీ లోకి నెట్టాడు వేదికమీదున్నతను.

నాతో పాటూ సుధీర్ కూడా సిగ్గుపడ్డాడు.

వాడులేచి నన్ను కూర్చోపెట్టడంతో కొంతమంది ముసిముసిగా నవ్వడం నాకంటపడింది.

ఫ్రెండ్‌తో వచ్చిన వాణ్ణి నేను ఒక్కణ్ణే. దాంతో కొంచెం యంగ్‌గా కని పించినా సుధీర్‌ని పెళ్లికొడుకు అనుకున్నారు.

మైకమ్మ మైక్‌లో నా వివరాలు చదువుతోంది.

మామూలుగా వివరాలు చదువుతుండగా ఇంట్రెస్ట్ ఉన్నవాళ్ళు కొందరు లేచి నిలబడతారు. కానీ నా వివరాలు చదవడం పూర్తయినా ఒక్కళ్ళూ లేవలేదు.

బైటికి వస్తుంటే ఆడిటోరియం పక్కగా వరుసగా ఉన్న చిన్నచిన్న క్యాబిన్స్ కనిపించాయి.

ఓ రెండుకుర్చీలు పట్టేంత చిన్నగా ఉన్నాయి.

ముచ్చటగా ముద్దొస్తున్నాయి. లోపలివాళ్ళు కనబడకుండా చుట్టూ కర్టెన్స్ ఉన్నాయి.

అందులో కూర్చునే అదృష్టం లేదని నిట్టూర్చాను. సుధీర్ రిసెప్షన్ వైపు వెళ్లాడు.

ఈలోగా పరుగున వచ్చింది మైకమ్మ. ఎవరైనా నా గురించి అడిగారేమో ననే ఆశ కలిగింది.

"సుకుమార్‌గారూ! ఐయామ్ రుక్మిణి. మీకు అభ్యంతరం లేకపోతే ఓ క్యాబిన్‌లో కూర్చుని మాట్లాడుకుందాం" అంది సరేనని క్యాబిన్‌లోకి నడి చాను.


"నేను కూడా నచ్చే వరునికోసం వెతుకుతున్నాను. ఓ ప్రైవేట్‌కంపెనీలో అసిస్టెంట్‌గా చేస్తున్నాను. ఇది పార్ట్‌టైం జాబ్. కంప్యూటర్ కోర్స్ కూడా చేస్తున్నాను. మాది మిడిల్‌క్లాస్ ఫ్యామిలీ. కట్నాలివ్వలేక పెళ్లికాలేదు. పాతి కదాటుతున్నా. కంప్యూటర్‌లో చెక్ చేస్తే పాతికేళ్ల వధువులు కనిపించలేదు. మీరు చూస్తే థర్టీప్లస్. నా అదృష్టం పరీక్షించుకుందామని మిమ్మల్ని పిలి చాను. మీరు నాకు ఓకే" అంది రుక్మిణి.

రేస్‌లో లేరు కాబట్టి నేను ఇంతకుముందు పరీక్షగా చూడలేదు. మనిషి బాగుంది.

కంప్యూటర్‌లో వివరాలు చూశాను. నాకు ఓకే అని పెద్దవాళ్లని పిలిపిం చమని చెప్పాను.

ఆ తర్వాత తెలిసిన విషయం, కొసమెరుపు ఏమిటంటే ఐదేళ్లక్రితం వచ్చిన మొదటి మ్యాచ్ తనదేనని ఫుల్‌సైజ్ ఫోటో చూసి సన్నగా గెడక ర్రలా ఉందని నేనే రిజెక్ట్ చేశానని.

★



## డాలీ ట్రిప్

అటు బాలీవుడ్, ఇటు టాలీవుడ్ సినిమాల్లో బిజీగా ఉండే తారలు మధ్యమధ్యలో ఇతర భాషా చిత్రాల్లో కూడా నటించాలనుకుంటారు. అలా కోరుకున్నా టైం కలిసిరాకపోతే ఆ ఆకాంక్ష నెరవేరదు. అందాలభామ రియాసేన్ కోరిక ఇప్పుడు నెరవేరినట్టుంది. ఇప్పుడీ భామ మలయా ళంలో నటించే అవకాశాన్ని పొందింది. సంతోష్ శివన్ కొత్త చిత్రం 'అనాథ భద్రం' చిత్రంలో ఆమె నటిస్తోంది. ఆ చిత్రం షూటింగ్ కోసం ఆమె కేరళ, ఇతర ప్రాంతాలకు వెళ్లనుంది.

